# తెలంగాణను అరిగోస పెట్టింది కాంగ్రెస్

- మూడోసారి కేసీఆర్‌దే విజయం
- ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలుపునకు నాంది
- భారీ మెజార్టీతో నాగజ్యోతి గెలుపు ఖాయం
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- పస్రాలో విస్తృత ప్రచారం
- బీఆర్ఎస్ పలువురి చేరిక



పస్రా అంగడిలో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సమ్మారావు

గోవిందరావుపేట, నవంబర్ 7 : తెలంగాణను అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని, ఆ పార్టీకి ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని ఎమ్మెల్సీ, ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని పస్రా సంతలో మంగళవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలు వ్యాపార వర్గ ప్రజలను బడే నాగజ్యోతికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో మాయమాటలు చెబుతూ గెలుస్తామని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. వారి ఆశ నిరాశేనని అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో అందించని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు పర్చుతూ అన్నదాతలకు అండగా ముఖ్యమంత్రి నిలిచారన్నారు. సీఎం కేసీఆర్ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందిస్తూ వారి గుండెల్లో నిలిచిపోయారన్నారు. కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలే నేడు బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. ములుగు నియోజకవర్గం నుంచి బడే నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. మరో 20రోజుల పాటు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో శ్రమించి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. మ్యానిఫెస్టోను ప్రతి గడపకు తీసుకెళ్లి వివరించాలని సూచించారు. అనంతరం పస్రా సంతలోని కూరగాయాలు, పండ్లు, హోటళ్ల వద్ద ప్రచారం నిర్వహించారు.

### ఎమ్మెల్సీ సమక్షంలో చేరికలు

ఎన్నికల ప్రచారంలో భాగంగా పస్రాకు వచ్చిన ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో పలువురు చేరారు. కాంగ్రెస్, బీజేపీతో పాటు పలు పార్టీల నుంచి చేరిని యువకులు, మహిళలకు శ్రీనివాస్‌రెడ్డి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. సీఎం కేసీఆర్‌కు నాగజ్యోతి గెలుపును కానుకగా అందించాల్సిన బాధ్యత మనపై ఉందని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు, ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యుడు బూర సురేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు టీ ప్రసాద్, భూక్యా సుమలత, గ్రామ కమిటీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ సారయ్యను సన్మానిస్తున్న రజక సంఘం నాయకులు

## 'గండ్ర'ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలి ■ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**

భూపాలపల్లి రూరల్, నవంబర్ 7: రాబోయే ఎన్నికల్లో కారు గుర్తు పై ఓటు వేసి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కోరారు. మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్‌కాలనీలో స్థానిక కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి పట్టణ రజక సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బస్వరాజు సారయ్య హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ రజకుల పక్షపాతని, వారి సమస్యలు తీరాలంటే మళ్లీ కేసీఆర్‌ను మూడోసారి గెలిపించుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీని రజక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర నాయకులు పైడిపల్లి రమేశ్, టౌన్ అధ్యక్షుడు వాయినాల శోభన్‌బాబు, కార్యదర్శి రాజు, మహిళా అధ్యక్షురాలు ఓరుగంటి లక్ష్మి, నాయకులు నిమ్మల కుమార్, పోశం, తిరుపతి, రమాదేవి, పోచమ్మ, ఐలమ్మ, వీరస్వామి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి బీజేపీ నేత రాజిరెడ్డి

కాటారం, నవంబర్ 7 : మండలంలోని దామెరకుంట గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు గోనె రాజిరెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు సంతోషం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధు సమక్షంలో పార్టీలో చేరగా, కండువా కప్పి ఆహ్వానించారు. బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, వ్యవహార శైలి నచ్చకనే ఆ పార్టీలో నుంచి బయటకు వచ్చినట్లు రాజిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పుట్ట ముఖేశ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక ఎన్నికల నిర్వహణకే 'ఫ్లాగ్ మార్చ్'

**డీఎస్పీ రాములు, అసిస్టెంట్ కమాండెంట్ సంజయ్**



ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీస్ బలగాలు

చిట్యాల, నవంబర్ 7 : పారదర్శక ఎన్నికల నిర్వహణకు 'ఫ్లాగ్ మార్చ్' నిర్వహించినట్లు డీఎస్పీ రాములు, అసిస్టెంట్ కమాండెంట్ సంజయ్ తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని చిట్యాల పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేంద్ర బలగాలు, సీఆర్పీఎఫ్, పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ చేశారు. ప్రజలు శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వేణు చందర్, ఎస్సైలు జంగిలి రమేశ్, శ్రీధర్, సుధాకర్, మాధవ్, సాంబమూర్తి, షాఖాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జడ్పీ సీఈవో విజయలక్ష్మి

## కార్మికులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**జడ్పీసీఈవో విజయలక్ష్మి**

భూపాలపల్లి రూరల్, నవంబర్ 7: సింగరేణి కార్మికులు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని జడ్పీ సీఈవో విజయలక్ష్మి కోరారు. కేటీకే–1 ఇంక్లైన్ గనిలో మంగళవారం జడ్పీ సీఈవో సింగరేణి కార్మికులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటింగ్ శాతాన్ని పెంచడానికి సింగరేణి కార్మికులంతా ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ముఖ్యమైన ప్రక్రియ అని అన్నారు. కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. గని మేనేజర్ వెంకట్రావు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు రాజకీయ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, సంక్షేమాధికారి సాధన్, రక్షణ అధికారి పాండే, అధికారులు సాగర్, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Bhupalapally Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Ande Ravi S/o Rajaiah Resident of Bhupallapally by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

వరంగల్ జిల్లా, మండలం భూపాలపల్లి గ్రామ పంచాయతీ భూపాలపల్లి మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్ వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ ఉప జిల్లా పర్కాల ఏరియాకు చెందిన మౌ.జే. భూపాలపల్లి, గ్రామ సర్వే నెం. 308లో మింజులో విక్రయించిన నివాస ప్లాటు మొత్తం విస్తీర్ణం 138 చ.గ.లు లేక 115.39 చ.మీ.లు గల దానికి హద్దులు: ఉత్తరం: కె. రమేష్‌గారి ఇల్లు (15–28) మరియు దారి, దక్షిణం: లింగారెడ్డి గారి ప్లాటు, తూర్పు: తిరుపతి గారి ఇల్లు, పడమర: తిరుపతి గారి భూమి.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

ఏటూరునాగారం, నవంబర్ 7 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు అన్నారు. కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి ఉప సర్పంచ్ తొంగళి రాంబాబు, కాంగ్రెస్‌కు చెందిన ముత్తినేని పాపయ్య, అరిచర్ల శ్రీనివాస్, నామాని పోషాలు తదితరులు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. మండల కేంద్రంలో లక్ష్మీనర్సింహారావు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు కొద్ది రోజులుగా వేలాది మంది కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారన్నారు. సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందుతున్నాయని పేర్కొన్నారు. కన్నాయిగూడెం బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆర్బీఎస్ జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్‌రావు, వలీబాబా, మెరుగు వెంకటేశ్వర్లు, కావిరి చిన్ని కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు చిట్టెం శ్రీనివాస్, పూజరి కిశోర్, మఠం వెంకటేశ్, అబ్బు వెంకట నర్సయ్య, తిప్పనపల్లి లక్ష్మయ్య, నరెడ్ల అశోక్, తిరుపతయ్య, పూజారి వెంకటేశ్, అబ్బు సంపత్, నామాని రవి పాల్గొన్నారు.

### మాలలకు ప్రాధాన్యత కల్పించాలి

సంక్షేమ పథకాల అమలులో మాలలకు ప్రాధాన్యత కల్పించాలని మాల మహానాడు నాయకులు మంగళవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావును కోరారు. పార్టీలో తమకు సముచిత స్థానం కల్పించాలని విన్నవించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి గోస్కుల రాంబాబు, జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్, యువజన విభాగం అధ్యక్షుడు కాళ్ల రామకృష్ణ, మండల కమిటీ అధ్యక్షుడు మాదిరి రాంబాబు, దొడ్డ భాస్కర్, మాదిరి చంద్రమొగిలి, బోడ సారయ్య, దాసరి కృష్ణ, కే చంద్రశేఖర్, జూపాక నవీన్, చింటు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పుతున్న లక్ష్మీ నర్సింహారావు

### పలు సంఘాల నుంచి..

ఏటూరునాగారం : మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్‌కు చెందిన వారితో పాటు హమాలీ యూనియన్ నాయకులు, కార్మికులు గులాబీ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. హమాలీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంపెల్లి మురళీ, రాంబాబు, మామిడి సమ్మయ్య, చిటమట సురేశ్, దేపాక భాస్కర్, కర్నె ముత్తయ్య, చెన్నం రాజు, వావిలాల రాములు, దేపాక చిన్నతో పాటు 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. మండల కేంద్రంలోని 4వ వార్డులో కాంగ్రెస్‌కు చెందిన వారితో పాటు బానారీ సంఘం అధ్యక్షుడు జే సదానందం ఆధ్వర్యంలో బాబు రత్నం, గొర్ల రాజు, జునగరి శ్రీనివాస్, జునగరి తిరుపతి, బోయిరి శేఖర్, భారతి, తరుణ్, చంద్రశేఖర్, మల్లేశ్వరి, లక్ష్మి, రమ, రమణ, సరోజన, రాజక్క, వెంకన్న, రాములు, కవితతో పాటు 90 మంది పార్టీలో చేరారు. సునీల్ కుమార్, ఎంపీపీ విజయ, వలియాబీ, మల్లారెడ్డి, ఖాజాపాషా, చంద్రబాబు,రాజేశ్, వలీబాబా, మహేశ్, ప్రభు, దండెపల్లి నర్సయ్య పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Bhupalapally Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Kamide Anusha S/o Madhusudhan Reddy Resident of Kaleshwaram, Mahadevpur, Jayashankar Bhupalpally by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మండలం మహదేవ్‌పూర్, గ్రామపంచాయతీ కాళేశ్వరం, మండల ప్రజాపరిషత్ మహదేవ్‌పూర్, జిల్లా ప్రజాపరిషత్ మహదేవ్‌పూర్, రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, ఉప జిల్లా భూపాలపల్లి ఏరియాకు చెందిన మౌ.జే. కాళేశ్వరం శివారు గ్రామపంచాయతీ కాళేశ్వరం వార్డు నెం. 4లో గల ఇ.నెం. 4–4/F గల ఇంటికి సంబంధించిన ఖాళీస్థల విస్తీర్ణం 191.65 చ.గ.లు లేక 160.24 చ.మీ.లు ఎ.సి.సి. రేకుల కటుటబడి విస్తీర్ణం, 149.62 చ.ఫీ.లు మరియు ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ కట్టుబడి విస్తీర్ణం 687.73 చ.ఫీ.లు, ఫస్ట్ ఫ్లోర్ కట్టబడి విస్తీర్ణం: 687.73 చ.ఫీ.లు మొత్తం ఆర్.సి.సి. కట్టుబడి 1375.46 చ.ఫీ.లు గల దానికి హద్దులు: ఉత్తరం: పోటు సత్యనారాయణ రెడ్డి గారి ప్లాటు, దక్షిణం: పంప్ హౌజ్ రోడ్, తూర్పు: కామిడి శ్రీనివాస్ రెడ్డి గారి ప్లాటు, పడమర: శనిగరం సురేష్‌గారి ప్లాటు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117